రూ. 30కోట్ల అభివృద్ధి పనులు గ్రౌండ్ చేయాలి

పెద్దపల్లి, ఆగస్టు 1: తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడీసీ) ద్వారా జిల్లాలో రూ.30 కోట్లతో రూపొందించిన అభివృద్ధి పనులను ఈ నెలలో గ్రౌండ్ చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పురపాలక కార్యాలయంలో పట్టణ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని డంప్ యార్డు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పెద్దపల్లి పట్టణంలో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయాన్ని ఆగస్టు నెలలో ప్రారంభించాలన్నారు. ఆ దిశగా పెండింగ్ పనులు, గ్రీనరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎల్లమ్మ చెరువును పరిశీలించిన కలెక్టర్ మినీ ట్యాంక్ బండ్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. పెద్దపల్లి పట్టణ వ్యాప్తంగా ఉన్న కుక్కలను పట్టుకొని రామగుండంలోని ఏబీసీ సెంటర్‌కు తరలించాలని , అక్కడ కుక్కలకు పూర్తి స్థాయిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, కొలిపాక మణికంఠ, S/o ఉమాశంకర్, Age: 26, Occ: Business, H.No. 3-71, ధర్మారం గ్రా॥ & మం॥, పెద్దపల్లి జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా సుల్తానాబాద్ రెవెన్యూ జిల్లా పెద్దపల్లి మండలం ధర్మారం, గ్రామపంచాయతి ధర్మారం, మజరా ధర్మారం మాజి బొమ్మరెడ్డిపల్లి రెవెన్యూ గ్రామశివారుకు చెంది గ్రామపంచాయతి ఇంటి నెంబర్ 1-52/1 కు సమీపంలో గల తరి నివేశన స్థలము సర్వే నెంబర్ 926 లో గల ఫ్లాట్ నంబర్ 17 యొక్క విస్తీర్ణము 253.11 చ.గల సమానమునకు 212.61 చ॥మీ॥ల విస్తీర్ణమునకు హద్దులు & కొలతలు లో కల ఈ హద్దులు.
తూర్పు : కిర్తి మల్లయ్య గారి ఖాళీ స్థలము
పడమర : ఎంబడి మల్లయ్య గారి ఖాళీ స్థలము ప్లాట్‌నెంబర్ 14
ఉత్తరం : 15 ఫీట్ల వెడల్పు గల త్రోవ
దక్షిణం : కంసాని వాసు గారి ఖాళీస్థలము (సమీప ఇ.నెం. 1-52/1)
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్షయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుమన్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిరాంపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All
PASSPORT LOST
★Gujje Manoher S/o Satyanarayana H.No. 7-6-11, Subramanyanagar, Vemulawada, Rajanna Sircilla Dist, my passport No. G3813699 Lost by travelling from my House to Thippapur Busstand, any one found please call 98859 10428.
NTK-000
PASSPORT LOST
★Vennampally Prashanth Sharma S/o Venkat Satya Narayana (Pass port No. R2046566 H.No. 18-108/1, Shanthinagar, Narsampet, Warangal), Present H.No. 3-86/1, Korapalli, Jammikunta, Karimnagar, my Passport Lost by travelling from House to Jammikunta, If anyone found please call 85228 70346.
NTK-000
PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పెద్దపల్లి : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం: ప్రధాన రహదారిపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు

సుల్తానాబాద్ : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీఎం, డిప్యూటీ సీఎం క్షమాపణ చెప్పాలి

ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ బీఆర్ఎస్.. జిల్లాలో ఆందోళనలు

పెద్దపల్లి, ఆగస్టు1: బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు భగ్గుమన్నారు. ఊరూరా నిరసనలకు దిగారు. సీఎం దిష్టిబొమ్మలు దహనం చేశారు. గురువారం జిల్లా వ్యాప్తంగా జరిగిన ఆందోళనల్లో బీఆర్ఎస్, అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సూచనలతో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజీవ్ రహదారిపై ధర్నా చేశారు. సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. పోలీసులు అడ్డకునే ప్రయత్నం చేశారు. బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఠాణాకు తరలించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పే దాకా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని రాజ్‌కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రేవల్లి స్వామి, కనుకుర్తి కార్తీక్, కో -ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, ఫహీం, నాయకులు సయ్యద్ ముబీన్‌ఉద్దీన్ , వెన్నం రవీందర్, కాశి పాక వాసు, పల్లె మధు, నెత్తెట్ల సతీష్ , జావేద్, లవన్ కుమార్, కొంతం సురేశ్, వైద శ్రీనివాస్, బైరం నటరాజ్, కమటం శ్రీధర్, ముత్యాల లక్ష్మణ్ గౌడ్, కేశ వరెడ్డి, ముబషీర్, అతిక్, మహబూబ్ పాల్గొన్నారు.

ఖనిలో నిరసనలు

గోదావరిఖని, ఆగస్టు 1: గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసనలు మిన్నంటాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత దాసరి ఉష మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని అసెంబ్లీలో సబితా ఇంద్రారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఇక్కడ బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

మంథని, ఆగస్టు 1: మంథనిలో బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంథ ని మాజీ జడ్పీటీసీ తగరం సుమలత, మహిళా విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి కేదారి గీతా బాయి, వివిధ మండలాల మహిళా అధ్యక్షురాళ్లు చంద్రకళ, రాజేశ్వరీ, సునీత, రాణి, భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, మాచీడి రాజుగౌడ్, మంథని లక్ష్మణ్, కాయితీ సమ్మయ్య, కన్నూరి ఓదెలు, బత్తుల సత్యనారాయణ, వెల్పుల గట్టయ్య, మబ్బు నాగరాజు, మంథని రాజపోచం, కిష్టయ్యలు పాల్గొన్నారు.

ధర్మారంలో..

ధర్మారం,ఆగస్టు1: బీఆర్ఎస్ నాయకులు ధర్మారంలో ఆందోళన నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో కరీంనగర్- రాయపట్నం రహదారిపై వారు రాస్తారోకో చేశారు. మహిళా నాయకులు ఆవుల లత, కాంపెల్లి అపర్ణ, మార్క సంధ్య సీఎం దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా ఎస్ఐ శీలం లక్ష్మణ్, పోలీసులు లాక్కున్నారు. నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, నాయకులు పూస్కూరు జితేందర్‌రావు,కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, తుమ్మల రాంబాబు,మిట్ట తిరుపతి, దేవి నళినీకాంత్,దేవి వంశీ కృష్ణ,సల్వాజీ మాధవరావు, కాంపెల్లి చంద్ర శేఖర్,ఎండీ అజాం బాబా,మిట్ట భరత్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్, ఆగస్టు 1 : సుల్తానాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. గంటపాటు రోడ్డుపై ధర్నా చేశారు. దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సమయంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, పార్టీ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, నాయకులు జూపెల్లి సందీప్ రావు, మొలుగూరి అంజయ్యగౌడ్, సూర శ్యాం, శీలం శంకర్, పురం వెంకటరమణ, గిడుగుల సతీశ్, బోయిని రాజమల్లయ్య, తిప్పారపు దయాకర్, నల్లవెల్లి ఏల్లయ్య, గందె మల్లికార్జున్, వాహిద్, రఫీక్, సాజిద్, కనకభూషణ్, వేగోళం రవీందర్, సతీశ్ తదితరులున్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి

కమాన్‌పూర్, ఆగస్టు 1: కమాన్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ సర్పంచ్ నీలం సరిత, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, బ బీఆర్ఎస్‌వై మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఎలబోయిన రామ్మూర్తి, చొప్పరి శ్రీనివాస్, సాన సురేశ్, మల్లయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

మంథని : నినాదాలు చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

అసెంబ్లీ ముట్టడికి వెళ్తారనే కారణంగా బీఆర్ఎస్‌కు చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లు, నాయకులను కమాన్‌పూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సిద్దిపల్లె మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, నాగారం మాజీ సర్పంచ్ ఇటవేన కొమురమ్మ భర్త కొమురయ్యను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

గోదావరిఖని, ఆగస్టు 1: సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో జూలైల 3,66,300 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 2,72,987 టన్నులతో 75శాతం ఉత్పత్తి సాధించినట్లు వెల్లండించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జూలై 31 వరకు 15,82,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యంలో 14,09,653 టన్నులతో 89శాతం ఉత్పత్తిని సాధించామన్నారు. సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.

ఆర్జీ-2లో 114శాతం బొగ్గు ఉత్పత్తి

యైటింక్లయిన్‌కాలనీ, ఆగస్టు 1 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3, వీకేపీ గనిలో జూలైలో 114శాతం బొగ్గు ఉత్పత్తి వెలికి తీసినట్లు జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ వెల్లడించారు. కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్పత్తి వివరాలు తెలిపారు. డివిజన్‌లో జూలైలో 4.80లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 5.47లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి వెలికి తీసినట్లు తెలిపారు. 2024-25లో జూలై వరకు 22.32 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి లక్ష్యానికిగాను 29. 64 లక్షల టన్నులతో 138శాతం వెలికి తీసినట్లు తెలిపారు. ఎస్‌వోటు జీఎం ఎన్. వెంకటేశ్వర్ రావు, డీజీఎంలు రాజేంద్రప్రసాద్, ఎర్రన్న, ధనుంజయ్, మురళీకృష్ణ, డాక్టర్ మహిపాల్, డీవైపీఎం వేణుగోపాల్‌లు పాల్గొన్నారు.

ఆశా జనకంగా బొగ్గు ఉత్పత్తి

రామగిరి, ఆగస్టు 1: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల్లో జూలైలో ఆశాజనకంగా బొగ్గు ఉత్పత్తి సాధించామని జీఎంలు సుధాకర్ రావు, కే.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆర్జీ-3 డివిజన్ పరిధిలో జూలైలో 4.19 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 4.08 లక్షల టన్నుల వెలికి తీసి 97 శాతం ఉత్పత్తితోపాటు 38.80 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ వెలికితీత లక్ష్యానికి గానూ 21.80 లక్షల క్యూబిక్ మీటర్లుతో 57 శాతం వెలికి తీసినట్లు జీఎం సుధాకర్ రావు తెలిపారు. అదేవిధంగా 5.83 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు చెప్పారు. అడ్రియాల ప్రాజెక్టు ఏరియాకు జూలైలో 0.18 లక్షల టన్నుల లక్ష్యానికి గానూ 0.52 లక్షల టన్నులతో 292 శాతంతో రికార్డు స్థాయి బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు తెలిపారు. 0.59 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు చెప్పారు. .

బుధవారంపేట నిర్వాసితులకు హైకోర్టులో ఊరట

రామగిరి, ఆగస్టు 1: సింగరేణి ఆర్జీ-3 ఓసీపీ-2 విస్తరణలో భాగంగా అధికారుల నిర్వాకంతో బుధవారంపేటకు చెందిన 708 ఎకరాలకు సంబంధించిన రైతులకు పరిహారం అంక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతుబంధు, రైతుబీమా, పీఎం కిసాన్ లాంటి పథకాలు నష్టపోయారు. ఈ క్రమంలో హైకోర్టు గ్రామస్తులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించింది. అదే గ్రామానికి చెందిన యువ న్యాయవాది పోనంపల్లి రవి హైకోర్టులో వేసిన పిటిషన్ గురువారం బెంచ్‌పైకి వచ్చింది. దీనితో బుధవారంపేట రైతుల అభ్యర్థన రిట్ పిటిషన్ కంపెన్సేషన్ పర్ లాస్ ఆఫ్ డ్యామేజస్ ఫర్ గవర్నమెంట్ స్కీమ్ దాఖలు చేసిన న్యాయవాది వాదనలతో ఏకీభవించిన హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం ఎందుకు రైతుల పేర్లు రెవెన్యూ రికార్డులో నమోదు చేయలేదని ప్రభుత్వ న్యాయవాదులను ప్రశ్నించినట్లు తెలిపారు. రైతులు కోరుతున్న ప్రకారంగా సబ్సిడీ పథకాలకు సంబంధించి నాలుగు వారాల గడువులోగా జిల్లా కలెక్టర్ కౌంటర్ అఫిడవిట్ ఫైల్ చేయాలని ఆదేశించారు. ఆ ప్రకారం చేయలేని పక్షంలో రిట్ పిటిషన్ అనుమతిస్తూ ప్రభుత్వంపై జరిమానా వేయాల్సి వస్తుందని జస్టిస్ తీర్పును వెల్లడించినట్లు తెలిపారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వంకు నాలుగు వారాల సమయం ఇచ్చినట్లు గ్రామానికి చెందిన కేసు వాదిస్తున్న న్యాయవాది పోనంపల్లి రవి తెలిపారు.

ఖని చౌరస్తాలో ఆటో కార్మికుల దినోత్సవం

గోదావరిఖని, ఆగస్టు 1: ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు అంబాల శంకర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ కేక్‌కట్ చేయగా, అనంతరం డ్రైవర్లు స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాతంగి శివరాజ్, కార్యదర్శి నీలారపు రవి, జిల్లా ఇన్‌చార్జి కాసిపేట రాజయ్య, కన్వీనర్ రేణిగుంట్ల సురేశ్, సదానందనం, గాజుల రాజేందర్, మారుపాక శ్రీను, ఎండీ మహమ్మద్‌గౌస్, గడ్డం దేవేందర్, సతీశ్, యాకుబ్ ఉన్నారు.

దాడి హేయమైన చర్య

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు1:కాల్వశ్రీరాంపూర్ డాక్టర్ మహేందర్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మారుమూల ప్రాంతంలో సేవలందిస్తున్న డాక్టర్ మహేందర్ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా మార్గమద్యంలో దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వారిని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీదేవిరాజు, నాయకులు కుమార్, రవి, రాజయ్య ఉన్నారు.

అనాథలకు ఆర్థిక సాయం

ఆశన్నపల్లె లో తల్లిదండ్రులను కోల్పోయిన బాధిత పిల్లలు మంద అభిలాష్, మంద మనీషాలను తిరుపతిరెడ్డి పరామర్శించారు. బాధితులకు రూ.5వేల సాయం అందించారు. ఇక్కడ నాయకులు కదురు రాజిరెడ్డి, సంపత్, హరీశ్, రవి తదితరులు ఉన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీపై వినతి

రామగిరి, ఆగస్టు 1: రామగుండం-3 డివిజన్ పరిధిలోని ప్రభావిత లద్నాపూర్ గ్రామస్తులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై మంత్రి శ్రీధర్‌బాబుకు విన్నవించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో లద్నాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రిని కలిసి వివరించారు. లద్నాపూర్ గ్రామ సమస్యలు, సింగరేణి చెల్లించాల్సిన నష్ట పరిహారం తదితర విషయాలపై చర్చించారు..

డీఎస్సీకి 508 మంది హాజరు

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 1 : ఉపాధ్యాయ నియామకాల కోసం జిల్లాలో నిర్వహిస్తున్న డీఎస్సీ-2024 పరీక్షకు గురువారం 508 మంది అభ్యర్థులు హాజరైనట్లు డీఈవో డి. మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాల్లో 551 మంది పరీక్ష రాయాల్సి ఉండగా, 508 మంది హాజరైనట్లు చెప్పారు.

విజయవంతం చేయండి

మంథని, ఆగస్టు1: అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు. పంజాబ్‌లో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీమహాసభ కరపత్రాలను మంథనిలోని రాజాగృహలో విడుదల చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాంకుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఇందారం మల్లయ్య, తోట రాజ్ కుమార్, దుస సదాశివ్ పాల్గొన్నారు.

రామగిరి, ఆగస్టు 1 : పన్నూరుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు విజ్జగిరి భూమయ్య మోకాలికి ఆపరేషన్ చేయించుకోగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తొట్ల శ్రీనివాస్ (ఆరు) అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మేదరబోయిన శారద కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కాపరబోయిన శ్రీదేవి భాస్కర్, దామెర శ్రీనివాస్ ,చిందం రమేశ్, నాగుల శ్రీనివాస్, గట్టయ్య, యాకూబ్, శ్యామ్, మహేందర్, మక్బూల్ పాషా, అంజన్న పాల్గొన్నారు.

వైద్యులు విధుల్లో అలసత్వం చూపవద్దు

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- పెద్దపల్లి, గోదావరిఖని దవాఖానల్లో తనిఖీ

పెద్దపల్లి టౌన్, ఫర్టిలైజర్‌సిటీ 1: ప్రభుత్వ దవాఖానల్లో పని చేసే వైద్యులు విధుల్లో అలసత్వం చూపవద్దని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పెద్దపల్లి మాతా శిశు సంరక్షణ కేంద్రం, గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ దవాఖానను గురువారం తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్‌ను పరిశీలించారు. గర్భిణులకు అందుతున్న వైద్యసేవలు, 102 సర్వీస్ సేవలు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పౌష్టికాహారంపై తీసుకోవాల్సిన మందులపై వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ దవాఖానను పరిశీలించారు. దవాఖానలో జనరేటర్ మరమ్మతు, అవసరమైన మరమ్మతు పనులకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ టీఎస్ఎంఐడీసీ అధికారులకు సూచించారు. ఇక్కడ గోదావరిఖని ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్‌సింగ్, పెద్దపల్లి సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీధర్, పిల్లల వైద్యులు డాక్టర్ రవీందర్, నర్సింగ్, సూపరింటెండెంట్, క్వాలిటీ మేనేజర్ అనిల్, ఇతర అధికారులు ఉన్నారు.

మాఫీ అయితే అయితయ్.. లేకుంటే కావు

- లోన్ మాఫీ కాలేదని ప్రశ్నించినందుకు రైతులపై ఏవో ఆగ్రహం
- రొంపికుంటలో ఘటన

కమాన్‌పూర్, ఆగస్టు 1 : తమకు రుణమాఫీ కాలేదని ప్రశ్నించినందుకు రొంపికుంట గ్రామ రైతులపై ఏవో గురువారం ఆగ్రహం వ్యక్తం చేశాడు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రెండు జాబితాల్లో తమ పేర్లు లేకపోవడంతో రొంపికుంటకు చెందిన పలువురు రైతులు బుధవారం పెద్దపల్లి కలెక్టరేట్‌కు వెళ్లి తమకు అన్ని అర్హతలున్నా రుణం మాఫీ కావడం లేదని కలెక్టర్‌కు విన్నవించారు. మాఫీ కాని రైతుల జాబితా తయారు చేయాలని వ్యవసాయధికారులను కలెక్టర్ ఆదేశించగా, గురువారం ఉదయం రొంపికుంట పంచాయతీ వద్ద ఏవో ప్రమోద్‌కుమార్, ఏఈవో సురేశ్ సమీక్ష నిర్వహించారు. తమకు రుణం ఎందుకు మాఫీ కావడం లేదని వ్యవసాయాధికారులను పలువురు రైతులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. ''మీరు ప్రతి సంవత్సరం వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేసుకోకపోతే ఎవరు బాధ్యులు.. రుణాలు మాఫీ అయితే అవుతయి లేకుంటే కావు..'' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏవో మాటతీరుపై ఆగ్రహించిన రైతులు, గ్రామస్తులు, ఆటో డ్రైవర్లు వాగ్వాదానికి దిగారు. గ్రామ పంచాయతీ వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడంతో పలువురు పెద్ద మనుషులు వచ్చి ఏవో, రైతులకు సర్ది చెప్పారు. తమను అవమానించిన ఏవోపై చర్యలు తీసుకువాలని డిమాండ్ చేస్తూ పలువురు రైతులు, ఆటో డ్రైవర్లు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

34 మంది డిపెండెంట్లకు శిక్షణ ప్రారంభం

రామగిరి, ఆగస్టు 1: క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణిలో వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్, మృతి చెందిన కార్మికుల డిపెండెంట్లకు కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులను జార చేయగా, గురువారం 34 మంది అభ్యర్థులకు స్థానిక ఎంవీటీసీలో శిక్షణ ను ప్రారంభించారు. శిక్షణ పూర్తయిన వెంటనే ఇచ్చిన గడువులోగా విధుల్లో చేరాలన్నారు. సింగరేణిలో ఉద్యోగం అదృష్టంగా భావించాలన్నారు కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం సత్యనారాయణ, పీఎం మారుతి, ఎంవీటీసీ మేనేజర్ మల్లన్న, డీవైఎస్ఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేగంగా జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పనులు

పాఠశాలలో కొనసాగుతున్న పనులు

పాఠశాలలో నిర్మిస్తున్న వేదిక

మంథని, ఆగస్టు 1: మంథనిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇటీవల మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ పాఠశాలను సందర్శించిన విషయం విధితమే. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్ కోయశ్రీహర్ష పాఠశాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నివేది క ఇవ్వాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ అధికారుల నివేదిక మేరకు రూ.16లక్షలను డీఎంఎఫ్‌టీ ద్వారా మంజూరు చేయించారు. ఈ నిధుల ద్వారా పంచాయతీరాజ్ అధికారులు పాఠశాల స్వాగత కమాన్, కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వేదిక, కిచెన్ షెడ్, పాఠశాల మొదటి అంతస్తులో అదనపు తరగతి గది, ప్రిన్సిపాల్ గది మెరుగు పర్చడం, పాఠశాల ఆవరణ మొత్తం టైల్స్, మొక్కల కోసం గ్రీనరీ పనులను చేపట్టారు .30 రోజుల్లో పనులు పూ